
AP 4PG 15 11 2024 FRIDAY qxp_Layout 1 14-11-2024 08:59 PM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 15 - 11 - 2024

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి

- మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏ. పి. డబ్ల్యు. జె. యు.



అనంతపురం, నవంబర్ 14 (అనంత ప్రభ )

రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని జర్నలిస్టులకు కనీస సౌకర్యాలు ఇళ్లపట్టాలు ఇల్లు నిర్మించి ఇవ్వాలని పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ రాబోవు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని జర్నలిస్టులందరూ సహకరించాలని మచ్చా రామలింగారెడ్డి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపునిచ్చారు

అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి పాల్గొని లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకి రవి ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో విజయరాజు, జానీ, షాకీర్, లోకరాజు, సాయినాథ్ రెడ్డి, ఇతర జర్నలిస్టుల నాయకులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలని ఇందుకోసం కొత్త జీవోను విడుదల చేయాలని నిబంధనలు సడలించి యూట్యూబ్ ఛానల్స్ చిన్న పత్రికలు అందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని సీనియర్ జర్నలిస్టులు జర్నలిస్టులకు ఇవ్వాలని కోరారు

అన్ని కులాల మాదిరిగానే జర్నలిస్టులను ప్రత్యేకంగా గుర్తించి జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసి జర్నలిస్టు కుటుంబాలకు, పిల్లలకు ఉన్నత చదువులకు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు మహిళలకు లోన్ల సౌకర్యం కల్పించాలని కోరారు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టులకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు జీవో విడుదల చేయాలని అన్నారు

వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరికీ అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఉచిత విద్యను అన్ని కార్పరేట్ స్కూల్లో అందజేయాలని ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేయాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు

రాష్ట్రంలో జర్నలిస్టుల ఐక్యంగా జర్నలిస్టుల సమస్యల కోసం అందర్నీ కలుపుకొని పోరాటం కొనసాగిస్తామని జర్నలిస్టులందరూ సహకరించాలని మచ్చా కోరారు

అనంతపురం జిల్లాలో వచ్చే నెల మొదటి వారంలో సభ్యత్వ నమోదు అనంతరం జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీకి ఎన్నికలు నిర్వహించి నూతనంగా కమిటీని ఏర్పాటు చేస్తామని మచ్చా అన్నారు

సమావేశ అనంతరం జర్నలిస్టులకు సభ్యత్వం రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రాజు, రమేష్, జి.శ్రీధర్, మొహమ్మద్ రఫీ, త్యాగరాజు, తిరుపతయ్య దినేష్, ఉపేంద్ర, విజయ్, సాయికుమార్, జె.నాగరాజు, జి.రాము పెద్ద ఎత్తున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు చిన్న పత్రికలు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు

# జాతీయ చిన్నపిల్లల దినోత్సవం ఘనంగా నిర్వహించిన శ్రీ వాణి స్కూల్





కూడేరు, నవంబర్ 14 (అనంత ప్రభ )

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని శ్రీ వాణి స్కూల్ ఆఫ్ రన్నింగ్ నందు గురువారం రోజున జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాముడు హాజరయ్యారు. శ్రీ వాణి స్కూల్ ఆఫ్ లర్నింగ్ కరస్పాండెంట్ హేమావతి మొదట తొలి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నెహ్రూ గురించి ప్రసంగించారు. జవహర్లాల్ నెహ్రూ కు చిన్నపిల్లలపై ప్రేమ చిన్నారులంటే అంటే ఎంతో ఇష్టం, నేటి బాలలే నేటి పౌరులుగా దేశ అభివృద్ధికి పురోగతికి పాటుపడతారని నాడు జవహర్లాల్ నెహ్రూ ప్రస్తావించిన విషయం అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ. అందుకే ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జాతీయ బాలల దినోత్సవాన్ని శ్రీ వాణి స్కూల్ ఆఫ్ లర్నింగ్ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని. శ్రీ వాణి స్కూల్ ఆఫ్ లర్నింగ్ నందు తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియంలో కూడా చిన్నపిల్లలకు అత్యంత విద్య ప్రమాణాలతో కూడిన విద్య బోధనను అందించడం లక్ష్యంగా చిన్నపిల్లలకు ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసిస్తున్నారు. అదేవిధంగా శ్రీ వాణి పాఠశాల నందు ఉపాధ్యాయులు చిన్నపిల్లలకు ఉత్తమ విద్యా బోధనతో పాటు క్రమశిక్షణ ను చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ ప్రతి విద్యార్థి, విద్యార్థిని ఉత్సాహంగా, ఉల్లాసంగా విద్యను అభ్యసించడానికి అలాగే సంస్కృతి కార్యక్రమాల ను కుడా చిన్ననాటి నుండి అలవరస్తున్నారు. చిన్నారులు విద్యతోపాటు అన్ని రంగాల్లో కూడా ఉన్నత స్థాయికి ఎదగడానికి శ్రీ వాణి స్కూల్ ఆఫ్ లర్నింగ్ ఉత్తమ విద్యా బోధన చిన్నపిల్లల అయినా విద్యార్థి, విద్యార్థినిలకు ఎంత దోహదపడుతోంది.తొలి భారత ప్రధానికి జవహర్లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం జాతీయ బాలల దినోత్సవాన్ని గురువారం రోజున పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం జరుపు కోవడానికి వేదికను పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. జాతీయ బాలల దినోత్సవ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు వీక్షించడానికి చిన్న పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై చిన్నపిల్లల ఆటల పాటలు వీక్షించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా శ్రీ వాణి పాఠశాల నందు చిన్నపిల్లలకు ఉత్తమ విద్య బోధనను అందిస్తున్న ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ కు ఉపాధ్యాయులకు విద్యార్థిని తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# ఇంటింటికి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన మరియు కరపత్రాలు పంపిణీ



శింగనమల, నవంబర్ 14 (అనంత ప్రభ )

ఇంటింటా క్యాన్సర్ పరీక్షలు సింగనమల, కల్లుమడి గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి ఇంటింటికి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన మరియు కరపత్రాలు పంపిణీ చేయడం అయినది తదుపరి గ్రూపు సమావేశాలను నిర్వహించి క్యాన్సర్ పై అవగాహన కల్పించి గోడపత్రికలు అవిష్కరించడం అయినది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి , ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామాలలోని వైద్య సిబ్బంది

ప్రతి గృహములోని 18 సంవత్సరాల పైబడిన వారందరికీ ఉచిత క్యాన్సర్ పరీక్షలలో ముఖ్యంగా,నోరు, రొమ్ము గర్భాశయ క్యాన్సర్ తో పాటు దీర్ఘకాలిక జబ్బులైన, బిపి షుగర్ టీబీ లెప్రసీ వ్యాధులకు పరీక్షలతోపాటు వ్యాధులపై అవగాహన కల్పించెదరని తెలియజేశారు, ప్రతిరోజు ఐదు గృహాలు సందర్శించి యాప్ నందు వ్యక్తిగత ఆహారపు అలవాట్లు వ్యసనాలు దీర్ఘకాలిక జబ్బులు క్యాన్సర్స్ సంబంధించిన జబ్బుల సమాచారాన్ని పొందు పరిచదరు, తదుపరి పరీక్షల కొరకు సెకండరీ యూనిట్ అయిన మెడికల్ కాలేజ్ కి, తిరుపతి, విశాఖపట్నంలోని హెూమీబాబా క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎన్టీఆర్ ఉచిత వైద్య సేవలు అందించబడును, ముఖ్యంగా 30 సంవత్సరాలు వయస్సు ఉన్న ప్రతి మహిళకు క్యాన్సర్ పరీక్షలు వారి అనుమతితో గోప్యతతో మహిళా వైద్య సిబ్బంది తో పరీక్షలు నిర్వహించదరుఈ కార్యక్రమం దాదాపు 6 నుంచి 9 నెలలు జరుగును, రిఫరల్ కేసులు పంపుటలో ఆరోగ్య పర్యవేక్షకులు హెల్త్ కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారు, ఈ కార్యక్రమంలో,

ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ తేజస్విని, సూపర్వైజర్ సిబ్బంది గంగాధర్ అశ్వత్ నారాయణ, సింగనమల హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, ఆరోగ్య కార్యకర్తలు తిరుపాలమ్మ,నాగరాజు, బాబా ఫక్రుద్దీన్, ఆశా కార్యకర్తలు

# జాతీయ బాలల దినోత్సవం నిర్వహించిన వివేకానంద స్కూల్

- నేటి బాలలే రేపటి సమాజానికి పునాదులు
- బాలల దినోత్సవం లో పాల్గొన్న సర్పంచ్ లలితమ్మ



కూడేరు, నవంబర్ 14 (అనంత ప్రభ )

కూడేరు మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో గురువారం జరిగిన బాలల దినోత్సవం కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి కూడేరు సర్పంచ్ మీను గా లలితమ్మ పాల్గొని, నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవం గురించి మాట్లాడారు మన దేశానికి మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు ను బాలల దినోత్సవం గా జరుపుకుంటాము అని, నెహ్రూ గారికి పిల్లల అంటే అమితమైన ప్రేమఅని,నేటి పిల్లలే రేపటి భవిష్యత్తుకు పునాదులు అని తెలిపారు, పిల్లల చేత కేక్ కట్ చేయించి, వారుకు స్వీట్లు పంచి, పెన్సిల్లు,పెన్నులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు,మూర్తి,కేశవ,అనిత, జాస్మిన్, భాను,శాంతి, శిల్ప, అరుణ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాడు స్మార్ట్ మీటర్ల విముఖత.. నేడు సుముఖత

- పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి
- ట్రూ అప్ చార్జీలు ప్రభుత్వమే చెల్లించాలి



ఉరవకొండ, నవంబర్ 14 (అనంత ప్రభ )

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించిన నాటి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్ల బిగింపు పై విముఖత చూపించటం కూటమి ప్రభుత్వ రెండు నాలుగుల ధోరణి అని సిపిఎం తూర్పార బట్టింది.

స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ శ్రేణులతో కలిసిపెద్ద ఎత్తున ఆందోళన చేపట్టింది.ఈ సందర్భంగా సిపిఎం ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుసూదన్ నాయుడు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి పగలుగొట్టాలని పిలుపునిచ్చి ఇప్పుడు స్మార్ట్ మీటర్లను బిగించడం సరికాదు. తక్షణం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలి.

పెరుగుతున్న నిత్యవసర ధరలను తగ్గించడంతోపాటు రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులను సరసమైన ధరలకు అందించాలని సిపిఎం డిమాండ్ చేసింది.

రాష్ట్రంలో మహిళలు పిల్లలపై దళితులపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి ఆచూకీ కనపడని ఆడపిల్లల సంఖ్య పెరుగుతున్నది.

గత ప్రభుత్వానికి భిన్నమైన పాలన అందిస్తామన్న కూటమి వాగ్దానాలు అమలులోకి రాలేదని ఆరోపించారు.

సత్య సాయి జిల్లాలో చిలమత్తూరు సంఘటన మరువకముందే రామగిరి మండలంలో ఈనెల 11న 75 సంవత్సరాల దళిత వృద్ధురాలు పై అత్యాచారం జరిగింది.

మద్యం షాపులు విచ్చలవిడితనం సమయాలు పెంచడం బెల్టు షాపులకు తెర తీయడం ఈ రకమైన హింసను మరింతగా పెంచుతున్నాయి ఉచిత ఇసుక విధానం నేటికీ అమలులోకి రావడం లేదు నిరుద్యోగం అరికడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పటికి రెండుసార్లు డిఎస్సీ నోటిఫికేషన్ వాయిదా వేశారు గ్రూప్ వన్ గ్రూప్ టూ పోస్టులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా జమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యం గొంతు నులమడలమే. కేంద్ర ప్రయత్నాలను తెలుగుదేశం బలపరచడం గర్హనీయం వర్ఫ్ ఆస్తులపై పెత్తనం కోసం కేంద్రం తెచ్చిన చట్ట సవరణను కూడా తెలుగుదేశం బలపరిచింది. కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తెలుగుదేశం మద్దతు ఇవ్వడం దారుణం. ఈ చర్యలు మానుకొని రాష్ట్ర ప్రజలు ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధుసూదన్ నాయుడు ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, మురళి, రవికుమార్, వీరాంజనేయులు రామాంజనేయులు, సిద్ధప్ప కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేశులు ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని ఐదవ నంబర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు గుండా నారాయణస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా నాగమయ్య కుటుంబ సభ్యులు బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కేక్ కట్ చేసి పిల్లలకు పలకలు, జామెట్రీ బాక్సులు, స్వీట్స్ పంపిణీ చేశారు. గుండా నారాయణస్వామి మాట్లాడుతూ నెహ్రూ ఎక్కడికి వెళ్ళినా పిల్లలను దగ్గరగా తీసుకొని ఆప్యాయంగా పలకరించేవారున్నారు అందుకే ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని, నేడు పిల్లల బాల్యం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ముఖ్యంగా సాంకేతిక ప్రపంచం, సామాజిక మాధ్యమాలు, స్మార్ట్ ఫోన్లు మొదలైన దుష్ప్రభావాలతో చాలామంది పిల్లలు చిక్కుకుపోతున్నారని, ఈ సమస్యల నుంచి వారిని గట్టెక్కించేందుకు మార్గాలను వెతకడంతో పాటు పిల్లల మనసు, ఆలోచనలు, భావాలను మనం గౌరవించాలన్నారు. పిల్లల బాల్యం వారి జీవితంలో అత్యంత విలువైనదని వారికి సరైన మార్గదర్శకత్వం, ప్రేమ, పాఠశాల విద్యను అందించడంతోపాటు వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మురళి ఖాదీ సంస్థ కార్యదర్శి చంద్రమౌళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వేశ్వర్ రెడ్డి , షేక్షావలి, విద్యా కమిటీ చైర్మన్ నాగరాజు, కూన వెంకట స్వామి, వంకం నాగరాజు, లక్ష్మీనారాయణ, వీరేష్ వీరాంజనేయులు, పవన్, అబ్దుల్లా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ నాగేంద్ర మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. నెహ్రూకు చిన్నపిల్లలు, గులాబీలు ఎంతో ఇష్టమని తెలిపారు. ఆయన జయంతి రోజున బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా కార్యక్రమాలలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకట సుబ్బయ్య మృతికి సంతాపం తెలిపిన సీపీఐ నాయకులు



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ )

యాడికి మండల పరిధిలోని చందన గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బీసీ రామప్ప తనుయుడైన సిపిఐ సీనియర్ కార్యకర్త కామ్రేడ్ వెంకటసుబ్బయ్య బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు ఓబిరెడ్డి, సిపిఐ నాయకులతో కలిసి వెంకట సుబ్బయ్య మృతికి గురువారం ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాయినాథ, ధనుంజయ, మురళి కృష్ణ, చందన రజక సూరప్ప , రజక వెంకట లక్ష్మయ్య , రజక బొలికొండ తదితరులు సానుభూతి తెలిపిన వారిలో ఉన్నారు

## అహుడా చైర్మన్ టి సి వరుణ్ ను కలిసిన యాడికి జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ )

అనంతపురం మరియు హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన అనంతపురం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీ టి సి వరుణ్ మొదటిసారి జిల్లాకు రావడంతో జిల్లా వ్యాప్తంగా జనసేన నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాడికి మండల జనసేన కన్వీనర్ కోడి సునీల్ కుమార్ చైర్మన్ టి సి వరుణ్ ను ఆయన నివాసం నందు కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొదటి నామినేటెడ్ పదవికి జనసేన పార్టీ అధ్యక్షులు ఎంపిక అవడం చాలా సంతోషంగా ఉందని సునీల్ తెలిపారు. చైర్మన్ ను కలిసిన వారిలో జనసేన యాడికి మండల ప్రధాన కార్యదర్శులు దస్తగిరి, శివకుమార్, వెంకటేష్, మధు, ఆచారి, గుండ్ల శివ, నాగభూషణం, జనసైనికులు పాల్గొన్నారు

## విజన్ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం




యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ )

భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా స్థానిక విజన్ విద్యా సంస్థల నందు ఆయన చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ నెహ్రూ గారు గాంధీ గారి స్ఫూర్తితో భారత స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని స్వాతంత్ర సాధన కొరకు కృషి చేశారని, అలాగే స్వాతంత్ర్యం సిద్ధించాక తొలి ప్రధానిగా నవభారత నిర్మాణంలో పంచవర్ష ప్రణాళిక లతో వ్యవసా-యం మరియు పారిశ్రామిక అభివృద్ధిలో భారతదేశం వృద్ధి సాధించే విధంగా ఆయన కృషి చేశారని, అలాగే యుద్ధ సమయాల్లో చాకచక్యంగా వ్యవహరించారని, అలాగే నేటి బాలలే రేపటి పౌరులు అని ఆయన ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించే దిశ గా అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణకు ఘనంగా సత్కారం



శింగనమల, నవంబర్ 14 (అనంత ప్రభ )

రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా యం.ఆదినారాయణ ఘనంగా సత్కరించిన అనంతపురం పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు యం.వెంకటప్ప

శింగనమల: శింగనమల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం శింగనమల మండల కేంద్రానికి చెందిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన యం.ఆదినారాయణను ఘనంగా సత్కరిస్తున్న నాయి బ్రాహ్మణ సోదరులు నాయకులు మాట్లాడుతూ.... రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. శింగనమల నియోజకవర్గంలో టిడిపి పార్టీ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేయడంతో నామినేటెడ్ న్యాయం చేసారన్నారు ఈ కార్యక్రమంలో చితంబరప్ప,వెంకట్రాముడు, రవి,బాలు,మధు,వెంకట ముని,శివ,రాజు,గురు,రామసుబ్బన్న తదితరులు పాల్గొన్నారు

## ఏఎన్ఆర్ స్కూల్.ఇంగ్లీష్ మీడియం ఘనంగా చిల్డ్రన్స్ డే



శింగనమల, నవంబర్ 14 (అనంత ప్రభ )


సింగనమల మండలం కేంద్రంలో ఏఎన్ఆర్ స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించిన కరస్పాండెంట్ ఆంజనేయ రెడ్డిఈ సందర్భంగా ఏఎన్ఆర్ స్కూల్ యుద్ధానికేతన్ కరస్పాండెంట్ ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ జవహర్ నెహ్రూ జననం నవంబర్ 14, 1889, అలహాబాద్ భారతదేశం-మరణం మే 27 1964 న్యూఢిల్లీ) స్వతంత్ర మొదటి ప్రధాన మంత్రిభారతదేశం (1947%-%64), అతను పార్లమెంటరీ ప్రభుత్వాన్ని స్థాపించాడు మరియు విదేశీ వ్యవహారాలలో అతని తటస్థ (అనుబంధిత) విధానాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 1930 మరియు 40 లలో భారత స్వాతంత్ర్య ఉద్యమం యొక్క ప్రధాన నాయకులలో ఒకడు అన్నారు

నెహ్రూ కాశ్మీరీ బ్రాహ్మణుల కుటుంబంలో జన్మించారు వారి పరిపాలనా నైపుణ్యం మరియు స్కాలర్షిప్కు ప్రసిద్ధి చెందారు వీరు 18వ శతాబ్దం ప్రారంభంలో ఢిల్లీకి వలస వచ్చారు అతను ప్రముఖ న్యాయవాది మరియు భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు మోతీలాల్ నెహ్రూ కుమారుడు మోహన్ దాస్ (మహాత్మా) గాంధీ యొక్క ప్రముఖ సహచరులు. నలుగురు పిల్లలలో జవహర్లాల్ పెద్దవాడు వారిలో ఇద్దరు ఆడపిల్లలు. ఒక సోదరి, విజయ లక్ష్మి పండిట్ , తరువాత ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి మొదటి మహిళా అధ్యక్షురాలు అయ్యారు అని ఆయన గురించి ఒకసారి గుర్తు చేసుకున్నారు

అలానే కరస్పాండెంట్ ఆంజనేయ రెడ్డి.తరపున ఎవరైనా కూడా అనాధ పిల్లలు ఉంటే ఉచిత గా స్కూల్లో చేర-్చుకుంటామన్నారు అలానే తల్లి లేక తండ్రి లేని పిల్లలకు 70% ఫీజు తగ్గించి వారికి కూడా తనవంతు స్వయంగా తమ స్కూల్ లో చేర్చుకుంటామన్నారు .

## మలేరియా యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి ఒక బ్లాక్ మైలర్

- నకిలీ లెటర్ ప్యాడ్స్,నకిలీ యూనియన్ నాయకుడు గా చలామణి.
- ఏపీ తెలుగు నాడు యూనియన్ కు సంబంధం లేదు.
- మూడు రోజుల్లో సంజాయిషీ సమర్పించాలి.




ఉరవకొండ, నవంబర్ 14 (అనంత ప్రభ )

మలేరియా యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదు.మూడు పూటలా ఫేషియల్ అటెండెన్స్ ఇవ్వటం లేదు.జిల్లా అధికారులపై తరుచూ అసత్య ఆరోపణలతో బురద చల్లటం,నకిలీ యూనియన్ లెటర్ ప్యాడ్స్ వినియోగంపై జిల్లా వైద్యాధికారి సంజాయిషీ కోరడం జరిగింది.

ఉరవకొండ మలేరియా యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి సక్రమంగా విధులు నిర్వర్తించటం లేదు . పని వేళలు సక్రమంగా విధులు చేయటం లేదు. ప్రభుత్వం పేదల అవసరాల కోసం వైద్య సేవలు అందించటంలో గ్రామీణ ప్రాంత వాసులకు వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వం లక్ష్యాలు నెరవేర్చాలి. ఈ క్రమంలో ఫేషియల్ అటెండెన్స్ ప్రవేశపెట్టింది. పనివేళల్లో మూడు పూటలా అటెండెన్స్ చూపించాలి. మిగతా వైద్య సిబ్బంది సకాలంలో హాజరవుతున్నారు. ప్రభుత్వ లక్ష్యాలుచేరుకున్నారు.

అయితే కోదండరామిరెడ్డి మాత్రం ప్రభుత్వ ఆదేశాలను,ఉన్నతాధికారుల ఆదేశాలనుపూర్తిగా ఉల్లంఘించారు. కోదండరామిరెడ్డి ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్నారు. పైగా పత్రికా ప్రకటనలు గుప్పించుట, వైద్య ఉద్యోగులు అధికారులపై ఫిర్యాదులు ఇవ్వడం,సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టటం, వైద్య ఉన్నతాధికారులు, మహిళ అధికారులపై అసత్య ఆరోపణలను గుప్పించడం జరుగుతుంది. వైద్య సిబ్బంది పరువు ప్రతిష్టలు మంటగ లుపుతున్నారు. వ్యక్తిగత పరువు ప్రతిష్టలు దిగజార-్చుతున్నారు.

కోదండరామిరెడ్డి ఏపీ తెలుగు నాడు వైద్య సంఘం అధ్యక్షుని హెూదాలో ఫిర్యాదును ఇవ్వటం జరుగుతోంది. అయితే ఏపీ తెలుగు నాడు యూనియన్ అధ్యక్షులు విడుదల చేసిన ప్రకటనలో తమ యూనియన్ కు కోదండరామిరెడ్డికి ఎలాంటి సంబంధం లేదన్నారు. నకిలీ యూనియన్ పేరిట నకిలీ లెటర్ ప్యాడ్లు వినియోగించుకొని ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు.

యూనియన్ ముసుగులో ఆఫీసర్లను బ్లాక్మెయిల్ చేయటం కోదండరామిరెడ్డిచేస్తున్నారన్నారు. ఏపీ తెలుగు నాడు యూనియన్ కుకోదండరామిరెడ్డి కి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ క్రమంలో విధులకు డుమ్మా కొట్టటం, తరచూ జిల్లా కేంద్రానికి పనివేళల్లో రావడం, అనధికారిగంగ, అనవసరంగా వైద్యవృత్తిని నాశనం చేస్తున్నారన్నారు.చాలాకాలంగా అతను ఫేషియల్ అటెండెన్స్ ఇవ్వటం లేదన్నారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల్లో రాత మూలకంగా సంజాయిషీ ఇవ్వాలని ఏడు అంశాల ఆరోపణలపై జిల్లా వైద్యాధికారికి రాత మూలకంగా సంజాయిషీ ఇవ్వాలని కోదండరామిరెడ్డికి పంపిన సుఖాస్ నోటీస్ లో పేర్కొన్నారు.

## శ్రీ సంజీవరాయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్స్ డే



శింగనమల, నవంబర్ 14 (అనంత ప్రభ )

సింగనమల మండలం చిన్నమట్లగొంది గ్రామం సంజీవరాయ విద్యానికేతన్ స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించిన కరస్పాండెంట్

ఈ సందర్భంగా సంజీవరాయ యుద్ధానికేతన్ కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ జవహర్ నెహ్రూ జననం నవంబర్ 14, 1889, అలహాబాద్ భారతదేశం-మరణం మే 27 1964 న్యూఢిల్లీ) స్వతంత్ర మొదటి ప్రధాన మంత్రిభారతదేశం (1947%-%64), అతను పార్లమెంటరీ ప్రభుత్వాన్ని స్థాపించాడు మరియు విదేశీ వ్యవహారాలలో అతని తటస్థ (అనుబంధిత) విధానాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 1930 మరియు 40 లలో భారత స్వాతంత్ర్య ఉద్యమం యొక్క ప్రధాన నాయకులలో ఒకడు అన్నారు

నెహ్రూ కాశ్మీరీ బ్రాహ్మణుల కుటుంబంలో జన్మించారు వారి పరిపాలనా నైపుణ్యం మరియు స్కాలర్షిప్కు ప్రసిద్ధి చెందారు వీరు 18వ శతాబ్దం ప్రారంభంలో ఢిల్లీకి వలస వచ్చారు అతను ప్రముఖ న్యాయవాది మరియు భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు మోతీలాల్ నెహ్రూ కుమారుడు మోహన్ దాస్ (మహాత్మా) గాంధీ యొక్క ప్రముఖ సహచరులు. నలుగురు పిల్లలలో జవహర్లాల్ పెద్దవాడు వారిలో ఇద్దరు ఆడపిల్లలు. ఒక సోదరి, విజయ లక్ష్మి పండిట్ , తరువాత ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి మొదటి మహిళా అధ్యక్షురాలు అయ్యారు అని ఆయన గురించి ఒకసారి గుర్తు చేసుకున్నారు

అలానే కరస్పాండెంట్ రామాంజనేయులు తరపున ఎవరైనా కూడా అనాధ పిల్లలు ఉంటే ఉచిత గా స్కూల్లో చేర్చుకుంటామన్నారు అలానే తల్లి లేక తండ్రి లేని పిల్లలకు 70% ఫీజు తగ్గించి వారికి కూడా తనవంతు స్వయంగా తమ స్కూల్ లో చేర్చుకుంటామన్నారు .

## కర్నూలు జిల్లాలో పెళ్లి వేడుకకు హాజరైన కమ్మూరు నాగరాజు



కూడేరు, నవంబర్ 14 (అనంత ప్రభ )

కూడేరు మండల మండల పరిధిలోని టిడిపి నాయకులు కమ్మూరు నాగరాజు గురువారం రోజునకర్నూలు జిల్లా కేంద్రంలోని హిందూపురం మునిసిపల్ కమిషనర్ శ్రీ సంగం శ్రీనివాసులు గారి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొన్నరు. అలాగే సీనియర్ జర్నలిస్ట్ మద్దులేటి తదితరులు హాజరయ్యారు.

## మోడల్ స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవం.



పామిడి, నవంబర్ 14 (అనంత ప్రభ )

పామిడి పట్టణంలోని మోడల్ స్కూల్ నందు భారత మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా ఘనంగా బాలల దినోత్సవం జరుపుకోవడం జరిగింది. బాలల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ మెయిన్ ఉద్దీన్ మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని అయినటువంటి జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, దేశ స్వతంత్ర సాధనకై ఎంతో కృషి చేశారని, ఇటువంటి గొప్ప గొప్ప నాయకులను ప్రతి ఒక్క విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని, విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో ఎదగాలని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎన్నికైనటువంటి పామిడి మోడల్ స్కూల్ కు చెందినటువంటి ఉపాధ్యాయుడు రమేష్ ని ఈ సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ మైనుద్దీన్, టిడిపి సీనియర్ నేత షేక్షావలి మరియు టిడిపి నేతలు పాల్గొనడం జరిగింది.

## టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన..



పామిడి, నవంబర్ 14 (అనంత ప్రభ )

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు 10 వ వార్డు నందు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా మాట్లాడుతూ రూ 100 చెల్లించిన వారికి గతంలో ఉన్నటువంటి రెండు లక్షల బీమా ను ప్రస్తుతం ఐదు లక్షలకు పెంచడం జరిగిందని, అంతేకాకుండా సభ్యత్వ నమోదు కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే పదివేల రూపాయలు తక్షణ సాయం అందుతుందని, ప్రతి ఒక్క కార్యకర్తకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, బొమ్మ మోహన్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## మాజీ సిడిపిఓ ఎస్సై నాయుడుతో మర్యాదపూర్వక భేటీ



ఉరవకొండ, నవంబర్ 14 (అనంత ప్రభ )

నూతన ఎస్సై జనార్ధన్ నాయుడు ని మర్యాద పూర్వకంగా మాజీ సిడిపిఓ రామాంజనమ్మ భేటీ అయ్యారు. పూలమాలలు వేసి శాలువల కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ సిడిపిఓ రామాంజనమ్మ మాట్లాడుతూ యం. రామాంజనమ్మ, ప్రజలతో మమేకమై శాంతి భద్రతలు కాపాడాలన్నారు. ఎప్పటిలాగానే అంకితభావంతో విధులు నిర్వర్తించి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో పనిచేసిన అనుభవం ఉన్న దృష్ట్యా పట్టణంలో మండలంలోని గ్రామాల్లో మంచి పట్టు ఉందని ఆమె తెలిపారు.ఎలాంటి అర మరికలు లేకుండా నిస్వార్ధ సేవలు అందించాలని మాజీ సిడిపిఓ రామాంజనమ్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యం. రామాంజనేయులు, యం. పెద్దన్న, కె. ఆంజనేయులు, యం. వన్నప్ప, చిన్న, గురు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ పరిశీలన



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకును ఆర్డీవో శ్రీనివాసులు పరిశీలించారు. పెట్రోల్ బంక్ య-జమానులు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలని చేసుకున్న దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి యాడికికి వచ్చి పెట్రోల్ బంకు నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి, సి ఎస్ డి టి మారుతి, సర్వేయర్ సుంకన్న, వీఆర్వో శ్రావణ్ తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ నాగేంద్ర మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. నెహ్రూకు చిన్నపిల్లలు, గులాబీలు ఎంతో ఇష్టమని తెలిపారు. ఆయన జయంతి రోజున బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా కార్యక్రమాలలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈరోజు అనంతపురం పట్టణంలో ఘనంగా గ్రంథాలయ వార్షికోత్సవ ప్రారంభం మరియు బాలల దినోత్సవం



అనంతపురం, నవంబర్ 14 (అనంత ప్రభ )

అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ శివ నారాయణ శర్మ గారు, నగరం మేయర్ మహమ్మద్ వసీం గారు, అనంతపురం ఆర్ డి ఓ చౌదరి గారు గారు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సెక్రటరీ రమా గారు, క్యాటరింగ్ రమణ, గ్రంథాలయ సిబ్బంది, అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయం వారోత్సవాన్ని కార్యక్రమాన్ని జెండా ఆవిష్కరించి, ప్రార్థన గీతంతో విద్యార్థులందరూ సమక్షంలో అధికారులు నాయకులు నిర్వహించారు.

జాతీయ గ్రంథాల వార్షికోత్సవంలో విద్యార్థుల అభిప్రాయాలు, లైబ్రరీ ఉపయోగపడుతుంది విధానం ఎంపీ గారు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా అవసరం అయితే సహాయం చేస్తామన్నారు.

బాలల దినోత్సవం కార్యక్రమం పాఠశాల విద్యార్థులతో లైబ్రరీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఎంపీ గారు జ్యోతి ప్రజ్వల్నా గావించి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్,బిస్కెట్స్, పెన్నులు మొదలైనవి అందజేశారు.గ్రంథాలయం వారోత్సవాల ర్యాలీ విద్యార్థుల తో ఎంపీ గారు జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమానంతరం డిజిటల్ లైబ్రరీ, లెండింగ్ రూమ్, పిరియాడికల్ సెక్షన్, కాంపిటీషన్ సెక్షన్, మరియు ఆఫీస్ కార్యాలయం సందర్శించారు. జిల్లా గ్రంథాలయంలో జరుగుతున్న కార్యక్రమాలు, గ్రంథాలయ పరిస్థితులు, సిబ్బంది వివరాలు మొదలైన అనేక విషయాలు గ్రంథాలయ సెక్రటరీ ద్వారా ఎంపీ గారు అడిగి తెలుసుకున్నారు. ఎంపీ గారు మాట్లాడుతూ రోజు రోజుకి జిల్లా లైబ్రరీ ఇంకా మరింత అభివృద్ధి చెందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గారిని, జిల్లా లైబ్రరీ అధికారులను తెలియజేశారు.

## కడదరకుంట లో ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన



కూడేరు, నవంబర్ 14 (అనంత ప్రభ )

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కదరకుంట గ్రామంలో గత మూడు రోజుల నుండి బొడ్రాయి, శ్రీ ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో శ్రీ ఆంజనేయ స్వామి ధ్వజస్తంభం , బొడ్రాయి స్థాపన కార్యక్రమాలలో స్థానిక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. బొడ్రాయి ప్రతిష్ట, శ్రీఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టానకు సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చినటువంటి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణంలో గత మూడు రోజులుగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొని ధ్వజస్తంభ స్థాపన, బొడ్రాయి ప్రతిష్ట విజయవంతంగా స్వామి వారి కార్యక్రమాలు నిర్వర్తించారు.

## యాడికిలో ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



యాడికి, నవంబర్ 14 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. యాడికి గ్రంథాలయాధికారి ఎం మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యాడికి పంచాయతీ ఇన్చార్జి ఈవో లక్ష్మణ్, సచివాలయ కార్యదర్శి హాజీ మరియు ఉపాధ్యాయుడు కొత్త రాయుడు పాల్గొన్నారు. గురువారం మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రు జయంతిని బాలల దినోత్సవం గా జరుపుకుంటామని, ఇదే రోజే గ్రంథాలయ వారోత్సవాలు కూడా జరుపుకుంటామని విద్యార్థులకు తెలుపుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు చిన్నతనం నుంచే గ్రంథాలయాలకు రావడం అలవాటు చేసుకుని పుస్తకాలను చదివి మంచి ఉన్నత స్థితిలోకి రావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వినయ్ కుమార్, గ్రంథాలయ పాఠకులు రాజేష్, శ్రీనివాసులు, దత్తాత్రేయ, రాహుల్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## అంబేద్కర్ గురుకులంలో తాండవిస్తున్న అపరిశుభ్రత

- చోద్యం చూస్తున్న పాఠశాల సిబ్బంది.
- ఊసేలేని గురుకులంలోపరిశుభ్రత.



ఉరవకొండ, నవంబర్ 14 (అనంత ప్రభ )

అనంతపురం జిల్లా కంబదూరు మండలం లోని తిమ్మాపురం గ్రామంలో అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రాంగణమంతా మురికి వాడగా మారి దుర్గందం వెదజల్లుతోంది.ఈ గురుకుల పాఠశాలలో 5 వతరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు దాదాపుగా 700 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు.బాలికలు వారి వారి వ్యక్తిగత అవసరాల దృష్ట్యా వాడి వదిలిన మలిన నీరు బయటికి వెళ్లకుండా ,ఆ ప్రాంగణంలో నిలువ ఉండి పోవడంతో మురికి జలసంద్రంగా తలపిస్తోంది.దీంతో విద్యార్థినిలు రోగాల బారిన పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వెలిబుచ్చారు

పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం మరో వైపు పాఠశాల ప్రక్కనున్న రైతుల అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆవాసాల మధ్య పరిశుభ్రత గురించి నిత్యం పాఠాలు వల్లించే ఉపాధ్యాయులు సిబ్బంది సైతం పట్టించుకున్న పాపాన పోలేదు.. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలి.అందుకు బిన్నంగా పాఠశాల పరిసర ప్రాంతం ఉండటంతో విద్యార్థినిల ఆరోగ్యం చెడిపోయి,ఏకాగ్రత దెబ్బతిని చదువులు పాడవుతున్నాయని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం వేస్తున్నారు.జిల్లా స్థాయి అధికారులు సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## ప్రతి పుస్తకానికి ఒక పాఠకుడు కూడా ఉండాలి. -టెక్నాలజీ ఎంత పెరిగినా,పుస్తకానికి విలువ తగ్గలేదు.



ఉరవకొండ, నవంబర్ 14 (అనంత ప్రభ )

టెక్నాలజీ ఎంత పెరిగినాపుస్తకానికి విలువ తగ్గలేదు. అలాగే ప్రతి పుస్తకానికి ఒక పాఠకుడు ఉండాలని వక్తలు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాజేశ్వరి ఎంఈఓ ఈశ్వరప్ప డిమాండ్ చేశారు.

ఉరవకొండ, సెంట్రల్ ఉన్నత పాఠశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఈ ఓ ఈశ్వరప్ప సెంట్రల్ స్కూల్ హెచ్ఎం రాజేశ్వరి ప్రారంభించారు. మొదటిగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అపార పుస్తకసంపదను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, ఎక్కడ అందుబాటులో లేని పురాతన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయన్ని తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ సెంట్రల్ స్కూల్ హె చ్ ఎం . శ్రీమతి రాజేశ్వరి గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవడం మనందరి భాద్యత అని, గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్. ఆర్. రంగనాథన్, కల్లూరు సుబ్బారావు, అయ్యాంకి వెంకటరమణయ్య మొదలగువారి కృషి వల్లనే ఈ రోజు ఇన్ని గ్రంథాలయాలు ఏర్పడ్డయని తెలిపారు. అలాగే తాను సాహిత్యం మీద మక్కువ గ్రంథాలయం ద్వారానే పెరిగింది అని, ప్రతి పుస్తకానికి ఒక పాఠకుడు ఉండాలని అని, టెక్నాలజీ ఎంతపెరిగిన పుస్తకం విలువ ఇంకా తగ్గలేదు అని తెలియజేసారు. అలాగే గ్రంథాలయాధికారి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని రాకాల పుస్తకాలు చదవాలని, ఏ

## రాయలసీమ సహకార శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు




అనంతపురం, నవంబర్ 14 (అనంత ప్రభ )

ఈరోజు స్థానిక అనంతపురం నగరంలోని రాంనగర్ నందు ఉన్న రాయలసీమ సహకార శిక్షణ కేంద్రం నందు డిస్టిక్ కో-ఆపరేటివ్ అధికారిని అరుణ కుమారి గారి ఆదేశాల మేరకు అఖిల భారత సహకార వారోత్సవాలను ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న స్పెషల్ కేడర్ డిప్యూటీ రిజిస్టర్ నారాయణస్వామి గారు సహకార జెండాను ఎగురవేయడం జరిగింది. మరియు ఈనాటి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె .ఎల్.మురళీధర్ గారు పాల్గొని వారు మాట్లాడుతూ సహకార వ్యవస్థ భారత దేశంలో 1904 సంవత్సరంలోనే ఏర్పాటు జరగడం జరిగిందని స్వాతంత్ర్యం అనంతరం భారత దేశంలో అనేక రాష్ట్రాలు వారి వారి సహకార చట్టాలను ఏర్పాటు చేసుకుని ఆ నియమాను పాటిస్తూ నేటి ఈ సహకార వ్యవస్థను కొనసాగిస్తున్నాయని జాతీయ సహకార వారోత్సవాలను నవంబర్ 14 వ ప్రారంభోత్సవ వేడుక మరియు 20వ తేదీ ముగింపు వేడుకను రాయలసీమ సహకార శిక్షణ కేంద్రం నందు నిర్వహించడం చాలా శుభపరిణామమని ,ఈ సంవత్సరం యొక్క ముఖ్య నినాదమైన వికసిత్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర ను పాటిస్తూ జిల్లాలోని అన్ని సహకార సంఘాలను కలుపుకొని వివిధ కార్యక్రమాల ద్వారా సహకార సంఘం ప్రాముఖ్యతను జిల్లాలో అన్ని సంఘాల వారు ఈ వారం రోజులపాటు నిర్వహించడం అందులో నన్ను మొదటి రోజున జరిగే కార్యక్రమానికి భాగస్వామ్యం చేయడం నేను ఎంతో రుణపడి ఉంటాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ సెంటర్లో ఉండే డీసీఎం %ఁ% సి ఏ శిక్షణార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజా రెడ్డి గారు ,మహిళా అధ్యాపకులు మేదని ,నాగవీణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు కేజీబీవీ నందు ఘనంగా నిర్వహించిన జాతీయ బాలల దినోత్సవం



ఆత్మకూరు, నవంబర్ 14 (అనంత ప్రభ )

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కేజీబీవీ పా-ఠశాల నందు గురువారం రోజున జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ మొదట తొలి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నెహ్రూ గురించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థినిలకు మిఠాయిను పంచిపెట్టారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ కు చిన్నపిల్లలపై ప్రేమ చిన్నారులంటే అంటే ఎంతో ఇష్టం, నేటి బాలలే నేటి పౌరులుగా దేశ అభివృద్ధికి పురోగతికి పాటుపడతారని నాడు జవహర్లాల్ నెహ్రూ ప్రస్తావించిన విషయం అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ. అందుకే ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం కేజీబీవీ నందు జాతీయ బాలల దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని. అదేవిధంగా చిన్నపిల్లలకు అత్యంత విద్య ప్రమాణాలతో కూడిన విద్య బోధనను అందించడం లక్ష్యంగా కేజీబీవీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. కేజీబీవీ టీచర్స్ చిన్నపిల్లలకు ఉత్తమ విద్యా బోధనతో పాటు క్రమశిక్షణ ను చిన్నపిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ ప్రతి విద్యార్థిని ఉత్సాహంగా, ఉల్లాసంగా విద్యను అభ్యసించడానికి అలాగే సంస్కృతి కార్యక్రమాల ను కుడా చిన్ననాటి నుండి అలవరస్తున్నామని చిన్నారులకు విద్యతోపాటు అన్ని రంగాల్లో కూడా ఉన్నత స్థాయికి ఎదగడానికి కస్తూరిబా గాంధీ పాఠశాల ఎంతగానో దోహదపడుతోందిని తొలి భారత ప్రధానికి జవహర్లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం జాతీయ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాము.ఈ సందర్భంగా జాతీయ బాలల దినోత్సవం జరుపు కోవడానికి వేదికను ఏర్పాటు చేశామని ఈ సాంస్కృతి కార్యక్రమాలు వీక్షించడానికి చిన్న పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై చిన్నపిల్లల ఆటల పాటలు వీక్షించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా కెజీబీవీ పాఠశాల నందు చిన్నపిల్లలకు ఉత్తమ విద్య బోధనను అందిస్తున్న ప్రిన్సిపల్ మరియు టీచర్స్ కు విద్యార్థిని తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కర్నూలు జిల్లాలో పెళ్లి వేడుకకు హాజరైన కమ్మూరు నాగరాజు



కూడేరు, నవంబర్ 14 (అనంత ప్రభ )

కూడేరు మండల మండల పరిధిలోని టిడిపి నాయకులు కమ్మూరు నాగరాజు గురువారం రోజునకర్నూలు జిల్లా కేంద్రంలోని హిందూపురం మునిసిపల్ కమిషనర్ శ్రీ సంగం శ్రీనివాసులు గారి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొన్నరు. అలాగే సీనియర్ జర్నలిస్ట్ మద్దులేటి తదితరులు హాజరయ్యారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో సామాన్య కార్యకర్తలకు కార్పొరేషన్ పదవులు



అనంతపురం, నవంబర్ 14 (అనంత ప్రభ )

రజక కార్పొరేషన్ డైరెక్టర్ గా పరమేశ్వర్

నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా కడియాల కొండన్న

గత మూడు దశాబ్దాలుగా పార్టీలో పనిచేస్తున్న నాయకులు

పార్టీ కోసం వారు పడ్డ శ్రమకు దక్కిన ఫలితం

కార్పొరేషన్ పదవులలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి

కార్పొరేషన్ పదవులు రావడం పై సర్వత్ర హర్షం

పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇస్తారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

పార్టీలో ఏ ఒక్కరికి అన్యాయం జరగదని.. రానున్న రోజుల్లో అందరికీ న్యాయం చేస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలి



అనంతపురం, నవంబర్ 14 (అనంత ప్రభ )

అనంతపురం – హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా నిర్మించిఉన్న ధర్మవరం మండలం కునుతూరు గ్రామం వద్దనున్న లే అవుట్ లో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం మండలం కునుతూరు గ్రామం వద్ద అనంతపురం – హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా ఏర్పాటు చేస్తున్న లే అవుట్ ను జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా లేఅవుట్ లోని రోడ్లను పరిశీలించి రోడ్ల యొక్క విస్తీర్ణము, నాణ్యత మరియు వాటిలో వాడిన మెటీరియల్ గురించి జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్ లో కల్వర్టులు, డ్రైనేజ్ వ్యవస్థ యొక్క పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గౌరీ శంకర్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుశ్యంత్, తదితరులు పాల్గొన్నారు.

## కొర్రకోడు లో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం




కూడేరు, నవంబర్ 14 (అనంత ప్రభ )

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కొర్రకోడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలల దినోత్సవాన్ని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ కలసి విద్యార్థులందరికీ వ్యాసరచన చిత్రలేఖనం పోటీలను నిర్వహించి విద్యార్థులకు లడ్డు మిక్చర్ రాగి లడ్డు బహుమతులను పంచిపెట్టారు నెహ్రూ గారి బాల్యము విద్యాభ్యాసము గురించి తెలియజేయడమే కాక పిల్లలపై మక్కువ ఎక్కువ అని అతని గొప్పతనాన్ని చేసిన మంచి పనులను ఉపాధ్యాయులందరూ కొనియాడారు విద్యార్థులందరూ సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో జి . విజయలక్ష్మి, పద్మావతి ,చంద్రమౌళీశ్వర ,మల్లికార్జున రెడ్డి ,అనురాధ, తిరుపాలమ్మ ,కాసిం పీరా , రాధిక బాయి తిప్పన్న శ్రీనివాసులు మొదలగువారు పాల్గొన్నారు

## నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బండారు శ్రావణి



కూడేరు, నవంబర్ 14 (అనంత ప్రభ )

ఏపీ పౌరసరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మర్యాదపూర్వకంగా కలిసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.ఈ సందర్భంగా రేషన్ పంపిణీ వ్యవస్థలో ఎండీయూ ఆపరేటర్ల ద్వారా ప్రజలు పడుతోన్న ఇబ్బందుల గురించి మంత్రి వివరించారు. రేషన్ కార్డుదారులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేసేందుకు గత వైసీపీ ప్రభుత్వం నియమించిన ఎండీయూ ఆపరేటర్లు ఉద్దేశపూర్వకంగా ప్రజా పంపిణీ వ్యవస్థను పలుచన చేసేందుకు ప్రయత్నం చేస్తున్న విషయాలను మంత్రి సవివరంగా తెలిపి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. గతంలో వైసీపీ హయాంలో ఆపరేటర్లు అవినీతికి పాల్పడ్డ విషయాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. గతంలో వైసీపీ అధికార దుర్వినియోగం చేస్తూ అనర్హులకు కూడా రేషన్ కార్డులను జారీ చేశారని,వీటిపై సమగ్ర దర్యాప్తును నిర్వహించి నిజంగా అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు అందేలా చూడాలని కోరాను.అన్ని విషయాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

AP 4PG 15 11 2024 FRIDAY qxp_Layout 1 14-11-2024 08:59 PM Page 4



# 50 ప్లస్‌లో జీన్స్ ప్యాంట్‌లో .. ఏకంగా ఎయిర్‌పోర్ట్‌లోనే గ్లామర్ షో, కెమెరాలకు చిక్కిన శివగామి




వెండి తెరపై ఎంతోమంది హీరోయిన్లు వస్తుంటారు, పోతుంటారు. కానీ కొందరు మాత్రమే కలకాలం గుర్తుండిపోతారు. మహానటి సావిత్రి, భానుమతి, వాణిశ్రీ, శ్రీదేవి, మాధురి దీక్షిత్, ఐశ్వర్యరాయ్, సౌందర్య వంటి వారు మేల్ డామినేటింగ్ ఇండస్ట్రీలో వీళ్లు తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఇలాంటి వారిలో రమ్యకృష్ణ కూడా ఒకరు. హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా వెండితెరపై ఆమె ముద్ర వేశారు. 50 ప్లస్‌లోనూ చెక్కు చెదరని గ్లామర్‌తో సెగలు పుట్టిస్తున్నారు రమ్యకృష్ణ. తాజాగా ఆమెకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వివరాల్లోకి వెళితే..

90వ దశకంలో దక్షిణాది చిత్ర పరిశ్రమను ఒక ఊపారు రమ్యకృష్ణ. అందాల ఆరబోతే కాదు అద్భుతమైన నటిగానూ ఆమె గుర్తింపు తెచ్చుకున్నారు. అహంకారం, పొగరు, అమాయకత్వం నిండిన వేషాలతో పాటు పవర్‌ఫుల్ రోల్స్‌కు ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. 1985లో భలేమిత్రులు మూవీతో తెలుగు వారిని పలకరించారు రమ్యకృష్ణ. ఐరన్ లెగ్ అన్న ట్యాగ్ పడినా తనను తాను నిరూపించుకునే సమయం వచ్చే వరకు ఓపిక పట్టి తన నటనతోనే సమాధానం చెప్పారు. కే .విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన సూత్రధారులు సినిమా రమ్యకృష్ణకు బ్రేక్ ఇచ్చింది. ఇందులో భానుచందర్‌కు జోడీగా పల్లెటూరి పిల్లగా అద్భుతంగా జీవించారు రమ్యకృష్ణ.

ఆ తర్వాత దర్శకేంద్రుడు కే రాఘవేంద్రరావు దర్శకత్వంలో చేసిన చిత్రాలు ఆమెను స్టార్ హీరోయిన్‌ను చేశాయి. అల్లుడుగారు. అల్లరి ప్రియుడు, ముద్దుల ప్రియుడు, అల్లరి మొగుడు, బంగారు బుల్లోడు, మేజర్ చంద్రకాంత్, క్రిమినల్, హలో బ్రదర్, ముగ్గురు మొనగాళ్లు, అమ్మోరు, ధర్మచక్రం, అన్నమయ్య, ఆహ్వానం, కంటే కూతురినే కనాలిరా, ఇద్దరు మిత్రులు వంటి హిట్ చిత్రాలు రమ్యకృష్ణకు మంచి పేరు తీసుకొచ్చాయి. మూడున్నర దశాబ్దాల కెరీర్‌లో తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ చిత్రాల్లో దాదాపు 260కి పైగా సినిమాలు చేశారు రమ్యకృష్ణ.

కేఎస్ రవికుమార్ దర్శకత్వంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా వచ్చిన నరసింహాలో నీలాంబరిగా ఆమె నటన సినిమాకే హైలెట్‌గా నిలిచింది. తనకు దక్కనివాడు ఇంకెవరికీ దక్కకూడదని పగతో రగిలిపోయే మహిళగా రమ్యకృష్ణ జీవించేశారు. రజనీ, సౌందర్యలనే డామినేట్ చేసేలా ఆ క్యారెక్టర్ ఉంటుందంటే అది రమ్యకష్ణ గొప్పతనం. ఈ సినిమాలో సౌందర్య భుజాలపై కాలుపెట్టే సీన్‌ని తొలుత చేయనని రమ్యకృష్ణ తేల్చిచెప్పారట. కానీ కేఎస్ రవికుమార్, సౌందర్యలు నచ్చజెప్పడంతో ఈ సన్నివేశంలో ఇరగదీశారు రమ్య.

క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీని ప్రేమించి పెళ్లాడారు రమ్యకృష్ణ. ఈ దంపతులకు ఓ బాబు సంతానం. పెళ్లి తర్వాత కొన్నాళ్లు గ్యాప్ ఇచ్చిన రమ్యకృష్ణ.. సెకండ్ ఇన్నింగ్స్‌లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా బిజీ అయ్యారు. ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన బాహుబలిలో రాజమాత శివగామి దేవిగా రాజసం పండించారు. 54 ఏళ్ల వయసులోనూ తరగని అందంతో హాట్ హాట్ ఫోటోషూట్‌లలో పాల్గొంటూ కుర్ర హీరోయిన్లకు పోటీ ఇస్తున్నారు. మొన్నామధ్య తన ముక్కుకు ముక్కుపుడక పెట్టించుకుని ఔరా అనిపించారు. తాజాగా టైట్ జీన్స్ వేసి, నల్లకళ్ల జోడు పెట్టుకుని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో హల్ చల్ చేశారు రమ్యకృష్ణ. కొందరు కెమెరాలలో ఆమెను బంధించి సోషల్ మీడియాలో పెట్టడంతో అది కాస్తా వైరల్ అవుతోంది.




# మెగాస్టార్ అంటే పిచ్చి ప్రేమ.. చిరు తాగిన టీ కప్‌ని షోకేస్‌లో పెట్టి, ఈ కమెడియన్ రూటే సెపరేట్!




దివంగత నేరేళ్ల వేణుమాధవ్ స్ఫూర్తితో ఎంతోమంది మిమిక్రీ కళాకారులు తెలుగునాట సత్తా చాటారు. వారిలో శివారెడ్డి ఒకరు. ఈ తరంలో మిమిక్రీ అనగానే వెంటనే గుర్తొచ్చే పేరు శివారెడ్డి. ఎన్నో సినిమాల్లో, వేదికలపై ఎందరో ప్రముఖుల గొంతును మిమిక్రీ చేసి నవ్వులు పూయించి మిమిక్రీనే ఇంటిపేరుగా మార్చుకున్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా పాటలతో, కామెడీతో , మిమిక్రీతో , డ్యాన్సులతో ప్రేక్షకులను అలరిస్తున్నారు శివారెడ్డి. కొన్ని సినిమాల్లోనూ నటించి నటుడిగానూ సత్తా చాటారు.

తెలంగాణలోని రామగుండం పట్టణానికి చెందిన శివారెడ్డి దాదాపు 100 సినిమాలలో నటించడంతో పాటు దాదాపు 6 వేల స్టేజ్ షోలు ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని పలు నగరాలు, విదేశాల్లోనూ శివారెడ్డి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. పలు టీవీ ఛానెల్స్‌లో యాంకర్‌గానూ పనిచేసిన శివారెడ్డి తర్వాత ఎందుకో వెనుకబడ్డారు. మీడియాకు దూరంగా ప్రశాంతంగా జీవిస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన వ్యక్తిగత, సినిమా, మిమిక్రీకి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు.

మెగాస్టార్ చిరంజీవి అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయనను ఇన్స్‌పిరేషన్‌గా తీసుకునే తాను మిమిక్రీ, సినిమాలలోకి ఎంట్రీ ఇచ్చినట్లు ఎన్నో వేదికలపై చెప్పారు శివారెడ్డి. ఈ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మరోసారి చిరంజీవిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. మెగాస్టార్‌ను శివారెడ్డి ఎంత ప్రాణంగా ప్రేమిస్తారో ఈ వీడియో చూస్తే తెలుస్తోంది. సదరు ఛానెల్ ప్రతినిధికి తన ఇంట్లో తాను గెలుచుకున్న అవార్డులు, ట్రోఫీలను చూపించారు శివాజీ. ఈ క్రమంలో షోకేస్‌లో కనిపించిన కప్పు అందులో పెట్టిన స్టార్ వెరైటీగా అనిపించి సదరు మీడియా ప్రతినిధి ఇదేంటని అడుగుతాడు.

ఇది మెగాస్టార్ చిరంజీవి తాగిన టీ కప్పు అని.. ఆయన సగం టీ తాగిన తర్వాత ఆ కప్పు అడిగి నేను తాగానని, తర్వాత కప్పుని అడిగి ఇంటికి తెచ్చుకుని షోకేస్‌లో పెట్టుకున్నానని శివారెడ్డి తెలిపారు. దాదాపు 20 ఏళ్ల నుంచి ఈ కప్పును భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నానని చెప్పగా.. లక్షలు ఇచ్చినా ఎవరికీ ఈ కప్పును ఇవ్వనని తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. చిరంజీవిపై శివారెడ్డి ప్రేమను చూసి మెగా ఫ్యాన్స్ ముచ్చటపడుతున్నారు.

# మెగా ట్యాగ్ వాడుకోవద్దు.. అల్లు అర్జున్‌పై చిరంజీవి కామెంట్స్




తెలుగు సినిమా పరిశ్రమలో మెగా, అల్లు ఫ్యామిలీ మధ్య విభేదాలు అత్యంత చర్చనీయాంశమైన అంశంగా మారింది. అయితే సోషల్ మీడియాలో అభిమానులు ఒకరిపై మరొకరు వాగ్బాణాలు సంధించుకొంటూ పోస్టులు ద్వారా వివాదాన్ని రేకెత్తించారు. అయితే ఈ వ్యవహారంలో మెగా హీరోలు, అల్లు అర్జున్ పరోక్ష వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది. అయితే అల్లు అర్జున్ వ్యవహారంపై చిరంజీవి సమోచితంగా స్పందించిన తీరు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఆ వీడియో చిరంజీవి చెప్పిన విషయాలు, అలాగే అల్లు, మెగా కుటుంబాల మధ్య విభేదాలకు కారణమైన అంశాల్లో గురించి వివర్లాలోకి వెళితే..

పుష్ప 2 మూవీ రిలీజ్‌కు ఎదురు దెబ్బ.. ఆ దేశంలో షాకిచ్చిన కల్కి వివాదంగత కొద్దికాలంగా పవన్ కల్యాణ్, అల్లు అర్జున్ మధ్య స్వల్ప విభేదాలు చోటు చేసుకొన్నాయి. కొన్ని సభల్లో పవన్ కల్యాణ్ గురించి చెప్పమంటే.. నేను చెప్పను బ్రదర్ అంటూ అల్లు అర్జున్ కామెంట్ చేయడం తెలిసిందే. అయితే అప్పటి నుంచి మెగా క్యాంపుకు స్టైలిష్ స్టార్ దూరంగా ఉంటూ వస్తున్నారు. అలా మెగా ట్యాగ్‌ను వాడుకోకుండా దూరంగా ఉంటూ వస్తున్నారు.

అయితే గత అసెంబ్లీ ఎన్నికల సమ–యంలో నంద్యాలలో పోటీ చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థికి అల్లు అర్జున్ మద్దతు తెలియచేయడానికి వెళ్లడంతో వారి కుటుంబాల మధ్య విభేదాలు మరింత ముదిరాయి. దాంతో మెగా హీరోలు డైరెక్టుగానే అల్లు అర్జున్ తీరుపై స్పందించారు. అవసరమైతే పరోక్షంగా తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. దాంతో ఇరు కుటుంబాల మధ్య అంతరం ఏర్పడిందనే విషయం స్పష్టమైంది.

అయితే ఇటీవల ఓ సినిమా ఈవెంట్‌లో అల్లు అర్జున్ మాట్లాడుతూ.. నాకు ఫ్యాన్స్ ఎవరూ లేరు. నా ఆర్మీని చూసే నేను యాక్టర్ అయ్యాను. నాకు నా ఆర్మీ అంటే చాలా ఇష్టం.. చాలా ఇష్టం అంటూ కామెంట్ చేశాడు. నాకు నచ్చితే ఎక్కడికైనా వెళతా.. ఎవరితోనైనా కలుస్తా అనే విధంగా మాట్లాడాడు. దాంతో వారి మధ్య అభిప్రాయబేధాలు ఉన్నట్టు స్పష్టమయ్యాయి.

ఇదిలా ఉండగా, ఇటీవల మట్కా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. నేను నా పెదన్నాన్న, బాబాయ్ గురించి మాట్లాడుతుంటూనే ఉంటాను. అయితే మనం ఎక్కడ నుంచి వచ్చాం. ఎవరి సపోర్టుతో ఎదిగాం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అలా చేయకపోతే నీవు ఎంత సక్సెస్ సాధించినా దానికి విలువ ఉండదని వరుణ్ తేజ్ కామెంట్ చేశా–రు.

అయితే భోళా శంకర్ ప్రమోషన్స్‌లో భాగంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఎవరికి వారు సొంతంగా ఎదగాలి. ఎప్పుడూ మా నాన్న, మా తాత అని

# సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ రివ్యూ


హనీ (సమంత రుత్ ప్రభు) సినీ నటిగా చెలామణి అవుతూ ఓ ప్రాజెక్ట్ కోసం సీక్రెట్ ఏజెంట్‌గా పని చేస్తుంటుంది. ఆమెకు నాడియా అనే కూతురు కూడా ఉంటుంది. అలాగే రాహీ గంభీర్ (వరుణ్ ధావన్) స్టంట్ మాస్టర్‌గా పనిచేస్తూ బన్నీగా సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. విశ్వ అనే కోడ్ పేరుతో పని చేసే జగన్ (కేకే మీనన్) కోసం వీరద్దరూ పనిచేస్తుంటాడు. డేవిడ్ వద్ద ఉన్న ఓ డిస్క్‌ను దొంగిలించేందుకు రెడీ అవుతారు.

సీక్రెట్ ఏజెంట్ హనీ పేరుతో సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేసే సమ–యంలో ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నది? డేవిడ్ వద్ద ఉన్న సమాచారం, దాని వెనుక ఉన్న సీక్రెట్ ఏమిటి? రాహీ గంభీర్‌తో ప్రేమాయణం ఎలా సాగింది? కూతురు నాడియా సినిమా థియేటర్‌లో ఎందుకు ఉంది? సీక్రెట్ ఏజెంట్స్‌గా హనీ, బన్నీ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? విశ్వ కోడ్‌తో జగన్ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ వెబ్ సిరీస్ కథ.

డేవిడ్ కళ్లు గప్పి ఆయన వద్ద ఉన్న డిస్క్‌ను సొంతం చేసుకోవాలనే ప్లాన్‌తో హనీ ఏజెంట్‌గా పంపడం అనే పాయింట్‌తో కథలోకి తీసుకెళ్లిన తీరు బాగానే ఉంది. కానీ పాయింట్ చుట్టూ రాసుకొన్న యాక్షన్ ఎపిసోడ్ ఎఫెక్టివ్‌గా కనిపించదు. హనీ చేసిన ప్రయత్నంలో జరిగిన యాక్సిడెంట్‌తో కథ ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళుంది. అప్పటికే ఏజెంట్‌గా పనిచేసే బన్నీతో పరిచయం, ప్రేమ యూత్‌ను ఆకట్టుకొనేలా ఉన్నాయి. ఆ తర్వాత సినీ నటిగా అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న హనీ ఎందుకు సీక్రెట్ ఏజెంట్‌గా మారిందనేది కన్విన్సింగ్‌గా ఉంది.

నటీనటుల విషయానికి వస్తే.. సీక్రెట్ ఏజెంట్‌గాను, లవర్‌గా, తల్లిగా సమంత మూడు వేరియేషన్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించారు. యాక్షన్ సీన్లలో కష్టపడిన విధానం, అలాగే వరుణ్ ధావన్‌తో కలిసి పండించిన రొమాన్స్ హైలెట్‌గా చెప్పుకోవచ్చు. వరుణ్, సమంత మధ్య లిప్ లాక్ యూత్‌కు పండుగ లాంటి విషయంగా మారింది. నాడియా పాత్ర కథలో భావోద్వేగాలను పండించేందుకు ఉపయోగపడింది. చిన్నారి అద్భుతంగా నటించింది. వరుణ్ ధావన్ ఇంతకు ముందెన్నడూ లేని విధంగా యాక్షన్, ఎమోషన్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో ఒదిగిపోయాడు. మిగితా క్యారెక్టర్లు కథలో భాగమై నడిచాయి.
ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్”ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్”

సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే.. అమన్ పంత్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. జోహన్ హెర్లిన్ సినిమాటోగ్రఫి ఈ మూవీకి స్పెషల్ ఎట్రాక్షన్. ఫైట్స్, ఛేజింగ్ సీన్లను క్యాప్చర్ చేసిన తీరు యాక్షన్ లవర్స్‌ను ఆకట్టుకొనేలా ఉంది. రూసో, రాజ్ డీకే అనుసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి. ప్రియాంక చోప్రా

సిటాడెల్ కథను ఇండియన్ నేటివిటికి మార్చిన విధానం కొత్తగా ఉందని చెప్పుకోవచ్చు.

సమంత యాక్టింగ్, చైల్డ్ సెంటిమెంట్, యాక్షన్ తదితర అంశాల ఆధారంగా రూపొందిన వెబ్ సిరీస్ సిటాడెల్ హనీ బన్నీ. సీక్రెట్ ఏజెంట్ కథాంశం చుట్టు అల్లుకొన్న లవ్, ఎమోషన్స్ కొత్తగా లేకపోయినప్పటికీ.. ఫర్వాలేదనిపిస్తాయి. నాడియా క్యారెక్టర్ ఈ సినిమాకు బలంగా ఉంటుంది. ఈ వారం ఓటీటీలో యాక్షన్ లవర్స్‌కు చక్కటి ఎంటర్‌టైనర్‌గా నిలిచే సిరీస్‌గా ఉంటుంది.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com